## యాడికిలో ఫ్రైడే డ్రైడేపై ఆశా కార్యకర్తలకు అవగాహన



యాడికి, ఫిబ్రవరి 20 (అనంత ప్రభ)
జోనల్ మలేరియా అధికారి డాక్టర్ అలెగ్జాండర్ ఆదేశాల మేరకు ఈ నెల 18న కడప జోనల్ మీటింగ్‌లో ఇచ్చిన సూచనలను శుక్రవారం యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు వివరించారు. యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో పాల్గొని గ్రామాల్లో లార్వా గుర్తింపు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం గ్రామాలలో తప్పనిసరిగా ఫ్రైడే డ్రైడే నిర్వహించి దోమల లార్వా పెరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఇంటి ఆవరణలోని పూలకుండీలు, పాత టైర్లు, తాగి పడేసిన టెంకాయ బొండాలు, టీ కప్పులు, రిఫ్రిజిరేటర్ వెనుక భాగంలోని బాక్సులు తదితర చోట్ల నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే సోమవారం నుంచి గురువారం వరకు హెక్టార్ కంట్రోల్ చర్యలు చేపట్టి సంబంధిత పంచాయతీ కార్యదర్శికి నివేదిక అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ జుబేదా, పీహెచ్‌ఎన్ శోభకుమారి, మేల్ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శాసనమండలిలో వెంకటేశ్వర స్వామి చిత్రపటాలను అపవిత్రం చేసిన శాసనమండలి సభ్యులను వెంటనే సస్పెండ్ చేయాలి



శింగనమల, ఫిబ్రవరి 20 (అనంత ప్రభ)
శాసనమండలిలో వెంకటేశ్వర స్వామి చిత్రపటాలను అపవిత్రం చేసిన శాసనమండలి సభ్యులను వెంటనే సస్పెండ్ చేయాలి రాష్ట్ర పంచాయతీరాజ్ చంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి రాష్ట్ర శాసనమండలిలో వెంకటేశ్వర స్వామి చిత్రపటాలనుచెప్పులు వేసుకుని వెంకటేశ్వర స్వామి ఫోటోలను ప్లకార్డులుగా ప్రదర్శిస్తూ వైసీపీ సభ్యులు ర్యాలీ వచ్చి శా-సనమండలిలో అపచారం చేయడం హిందువుల మనోభావాలను దెబ్బతీయడమే వైసీపీ పనిగా పెట్టుకున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి ఒక ప్రకటనలో విమర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ ముసుగులో ఉన్న దొంగ భక్తులు వైసిపి.వారు అని గత వైసిపి పాలనలో పరిపాలనలో వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదం అపవిత్రం చేసి ఈరోజు వాటిని కప్పిపుచ్చుకోవడానికి చత విధాల ప్రయత్నిస్తున్నారని అందుకే జగన్ ఒకో కు తగిన శాస్తి చేసి మూల కుర్చో పెట్టిన ఇంకా బుద్ధి రాలేదు ఇంక రాదుఅని .వచ్చే ఎన్నికలలో సింగిల్ డిజిట్ కు పడిపోతారుఅని రాజకీయాల్లో ఎంత దూరమైనా వెళ్లొచ్చు కానీ ప్రత్యక్ష దైవంగా కొలిచే వెంకటేశ్వర స్వామిని రాజకీయాల్లోకి లాగడం సరికాదు ఈ ఘటనతో వైసీపీ నేతలకు, జగన్ కు దేవుడి పట్ల ఏ రకమైన ఆలోచన ఉందో తెలుస్తోంది ప్రతిరోజూ సభలో వెంకటేశ్వర స్వామిని అపవిత్రం చేస్తున్నారు శాసన మండలిలో వైసీపీ సభ్యుల తీరు హిందువుల మనోభావాలు దెబ్బతిసేలా ఉన్నాయి అని ఆయన విమర్శించాడు

## నేడు జిల్లా కోర్టు ఉద్యోగాల ఇంటర్వ్యూ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ భీమారావు



అనంత, ఫిబ్రవరి 20 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా నిర్వహిస్తున్న ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చివరి దశకు చేరింది. గత జనవరి నెలలో వెలువడిన నోటిఫికేషన్లకు అనుగుణంగా నిర్వహించిన ఈనెల 19వ తారీఖున శ్రీ బాలాజీ పీజీ కాలేజ్ పీవీకే కే ఇంజనీరింగ్ ఆవరణము లో జరిగిన రాత పరీక్షల ఫలితాలు ఆ దినమే అనంతపురం జిల్లా కోర్టు వెబ్సైట్ నందు పొందుపరచడం జరిగింది. అలాగే అభ్యర్థుల భారీగా ఫలితాల తో సహా పొందుపరిచి ఉన్నారు. నేడు అనంతపురం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వారి కోర్టు నందు నిర్వహించే ఓరల్ ఇంటర్వ్యూ కు ఫ్రంట్ ఆఫీసు ఉద్యోగానికి ఐదు మందిని ఎంపిక చేసి రికార్డు అసిస్టెంట్ ఉద్యోగానికి ముగ్గురిని ఎంపిక చేసి వారి తో మౌఖిక ఇంటర్వ్యూ ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నారని జిల్లా న్యాయ సంస్థ వారి ప్రకటనలో తెలియజేసినారు. ఎంపిక అయిన అభ్యర్థులు అసలు విద్య ధృవీకరణ పత్రాలు (ఒరిజినల్ ) మరియు ధ్రువికరించబడిన రెండు జిరాక్సు కాపీల సెట్ తో హాజారు కావాలని అనంతపురం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు శ్రీ ఈ భీమారావు ఒక ప్రకటనలో తెలిపారు

## ఇప్పేరు లో బాల్య వివాహ ముక్తా భరత్ కార్యక్రమం



కూడేరు ఫిబ్రవరి 20 (అనంత ప్రభ)
కూడేరు, మండలం ఇప్పేరు గ్రామంలో శుక్రవారం రోజున ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ స్కూల్ హెడ్ మాస్టర్,
మహిళా సంరక్షకురాలు, అంగన్వాడీ వర్కర్స్ , ఆశా వర్కర్స్ పిల్లల తల్లిదండ్రులతో కలసి బాల్యావివాహాల నిర్మూలనకు వందరోజుల జాతీయ ప్రచార కార్యక్రమం పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. భారత ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం బాల్యవం నివారణకు ప్రత్యేక చట్టాలు మరియు కార్యక్రమాలు అమలు చేస్తున్న బాల్యా వివాహాలు బాలికల ఆరోగ్యం విద్య భవిష్యత్తు మరియు సమాజాభివృద్ధికి తీవ్రంగా హానికరమని గ్రామసభ గుర్తించినది అందువల్ల ఈ గ్రామసభ ఈ క్రింది విధంగా తీర్మానించుచున్నది 18 సంవత్సరాల లోపు బాలికలు మరియు 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహాలు జరగకుండా పూర్తిగా నివారించుటకు గ్రామ మొత్తము బాధ్యత తీసుకుంటుంది. ఈ గ్రామంలో ఎలాంటి బాలు వివాహాలు జరగనివ్వమని జరుగుచున్నట్లయితే వెంటనే చట్టబద్ధ చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులకు సమాచారం అందించబడుతుంది బాల్య వివాహాల నివారణలో గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు అంగన్వాడి కార్యకర్తలు ఉపాధ్యాయులు స్వయం సహాయక సంఘాలు మరియు యువజన సంఘాలు కమిటీ మెంబర్స్ గ్రామస్తులు అందరు కలిసి చిన్న వయసు పెళ్లి జరిగినట్టయితే రెండు సంవత్సరాలు జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా విధించబడుతుంది. కాబట్టి గ్రామంలో ఎక్కడైనా చిన్న వయసులో పెళ్లిళ్లు జరిగితే కచ్చితంగా 1098 కి కాల్ చేసి అధికారులకు సందేశాన్ని ఇవ్వాలి వీటి వల్ల కలిగే అనర్థాల గురించి అలాగే పోక్స్ చట్టం గురించి పిల్లల హక్కుల గురించి పౌష్టికాహారం పరిశుభ్రత అలాగే ఫీల్ డెవలప్మెంట్ ఆరోగ్యం పోషణ విద్య యువతి అభివృద్ధి గురించి వివిధ అంశాల పట్ల అవగాహన విద్యార్థులకు తెలియజేయడం జరిగింది






## న్యాయంతో కూడిన సమాజం అవసరం. డిఎల్ఎస్ఎ సెక్రటరీ ఎన్.రాజశేఖర్



అనంత, ఫిబ్రవరి 20 (అనంత ప్రభ)
ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా అనంతపురం రాంనగర్ లో గల ప్రభుత్వ బీసీ కళాశాల బాలికల వసతి గృహంలో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో ప్రసంగిస్తూ న్యాయంతో కూడిన సమాజం అన్నివేళలా శ్రేయోస్కరమని అటువంటి సమాజమే మనం కోరుకోవాలని మరియు అటువంటి సమాజం పొందడానికి చట్టాల పట్ల హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు అలాగే జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సమాజంలో ఏ కారణంతో నైనా న్యాయం పొందడానికి ఎటువంటి ఇబ్బంది కలిగిన సహాయం చేయడానికి అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసినటువంటి బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అయినటువంటి కుష్బూ కొఠారి,ఎస్ డబ్ల్యూ ఓ, హాస్టల్ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు

## సొసైటీ చైర్మన్ గా జయప్రకాష్ గౌడ్ ను ఖరారు చేసిన తెదేపా అధిష్టానం



కూడేరు, ఫిబ్రవరి 20 (అనంత ప్రభ)
కూడేరు మండల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (సొసైటీ చైర్మన్ గా) తెదేపా నాయకులు జయప్రకాష్ గౌడ్ పేరును పార్టీ అధిష్టానం గుర్తించి నామినేటెడ్ పదవిని ఖరారు చేసినట్టు తెలుస్తోంది. సొసైటీ ప్రెసిడెంట్ గా (నామినేటెడ్ పోస్టుకు) జయప్రకాష్ గౌడ్ అను నా పేరును ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి నారా చంద్రబాబునాయుడు కు మరియు సొసైటీ చైర్మన్ పదవి దక్కడానికి ప్రత్యేక చొరవ చూపిన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ కు మరియు రాష్ట్ర తెదేపా నాయకులు పయ్యావుల శ్రీనివాసులు కు జిల్లా ప్రధాన కార్యదర్శి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సొసైటీ చైర్మన్ జయప్రకాష్ గౌడ్, సొసైటీ కమిటీ సభ్యులు గా పెనకచర్ల ఎర్రి స్వామి, కరుట్లపల్లి రాళ్లపల్లి రాజేశ్వరి ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ఖండన



ఆదోని, ఫిబ్రవరి 20 (అనంత ప్రభ)
శాసనమండలిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు భక్తుల ఆరాధ్య దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఫోటోను చెప్పులు ధరించి పట్టుకోవడం అత్యంత దారుణం, అవమానకర చర్య అని టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ తీవ్రంగా ఖండించారు.

ఇది రాజకీయ నిరసన కాదు… విశ్వాసాలపై దాడి!

రాజకీయంగా విభేదాలు ఉండవచ్చు. కానీ దేవుడి ఫోటోను చెప్పులతో పట్టుకోవడం కోట్లాది భక్తుల మనోభావాలను గాయపరిచే చర్య అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజాస్వామ్య ఆలయంలో అనుచిత ఘటన

శాసనమండలి వంటి గౌరవప్రదమైన వేదికలో ఇలాంటి ఘటన జరగడం రాష్ట్రానికి మచ్చగా నిలుస్తుందని పేర్కొన్నారు. వెంటనే పూర్తి స్థాయి విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశా-రు.

క్షమాపణ చెప్పాలి --- కఠిన నిబంధనలు అమలు చేయాలి

సంబంధిత సభ్యులు సభలోనే భక్తులకు క్షమాపణ చెప్పాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన నియమాలు అమలు చేయాలని కోరారు.

"దేవుడిని అవమానించి రాజకీయ లాభాలు పొందాలనుకుంటే ప్రజల తీర్పు చాలా కఠినంగా ఉంటుంది. భక్తుల గౌరవం కోసం మా పోరాటం కొనసాగుతుంది. అవసరమైతే ప్రజలతో కలిసి రోడ్లపైకి దిగుతాం" అని హెచ్చరించారు.

"శ్రీవారి అవమానం హిందూ సమాజానికి అవమానం!"

"విశ్వాసాలతో రాజకీయాలు ఆడొద్దు!"దేవుడిని అవమానించిన వారిని ప్రజలు క్షమించరు!"

భక్తుల మనోభావాలను అవహేళన చేసే రాజకీయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని గుడిసె ఆది కృష్ణమ్మ స్పష్టం చేశారు

## జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకుడు మాదాసుల రాజబాబును పరామర్శించిన రాష్ట్ర అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ



ఆదోని, ఫిబ్రవరి 20 (అనంత ప్రభ)
కర్నూలు జిల్లా ఆదోని నియోజకవర్గం ఆదోని మండలం బైచిగేరి గ్రామానికి చెందిన జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జి మాదాసుల రాజబాబు గత రెండు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందారు. ఆరోగ్యం కొంత మెరుగుపడడంతో నేడు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.

ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ స్వయంగా ఆయన నివాసానికి చేరుకుని పరామర్శించారు. రాజబాబు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పడంతో పాటు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారుడు చిన్నపెండకల్ అంజినయ్య, కర్నూలు జిల్లా కన్వీనర్ మణికుమార్, ఆదోని మండల అధ్యక్షులు కపిటి గుమ్మల రాజేంద్ర మాదిగ, ఆదోని టౌన్ నాయకులు గని, అశోక్, నాని తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు కార్యకర్తలు రాజబాబు త్వరగా కోలుకొని మళ్లీ ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు

## అద్దె భవనాల్లో అంగన్‌వాడీల అవస్థలు సిడిపిఓకు కౌన్సిలర్ వెళ్లాల లలితమ్మ వినతి



ఆదోని, ఫిబ్రవరి 20 (అనంత ప్రభ)
పట్టణంలోని 35వ వార్డులో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల దుస్థితిపై స్థానిక కౌన్సిలర్ వెళ్లాల లలితమ్మ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆమె ఐసీడీఎస్ కార్యాలయాన్ని సందర్శించి సీడీపీఓ (జఖూ) మేడంను కలిసి సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.ప్రధాన సమస్యలు:

ఇరుకైన గదులు: వార్డులోని అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో నడుస్తుండగా, గదులు చాలా చిన్నగా ఉండటం వల్ల పిల్లలు సౌకర్యంగా కూర్చోవడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారని లలితమ్మ తెలిపారు. వసతుల కొరత: సరైన గాలి, వెలుతురు లేకపోవడంతో చిన్నారులు ఉక్కపోతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రతా సమస్యలు: పాత, దెబ్బతిన్న భవనాల కారణంగా ముఖ్యంగా వర్షాకాలంలో ప్రమాదాలు తలెత్తే పరిస్థితి ఉందని పేర్కొన్నారు.

కౌన్సిలర్ డిమాండ్: వార్డులోని గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అంగన్‌వాడీ కేంద్రాలను వెంటనే విశాలమైన, సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన భవనాల్లోకి మార్చాలని కౌన్సిలర్ వెళ్లాల లలితమ్మ డిమాండ్ చేశారు.

దీనిపై స్పందించిన సీడీపీఓ గారు, త్వరలోనే క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

లలితమ్మ మాట్లాడుతూ:
"ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లాను. మన 35వ వార్డు పిల్లలకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తాను" అని తెలిపారు

## సాయంత్రం వేళ వాహనాల తనిఖీలు - జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్..




పుట్టపర్తి, ఫిబ్రవరి 20 (అనంత ప్రభ)
జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, రోడ్డు భద్రత మరియు ప్రజల రక్షణను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని పోలీసులు చేపట్టారు.

జిల్లాలోని ప్రధాన రహదారులు, కూడళ్లు (జంక్షన్లు), పట్టణాలు మరియు గ్రామీణ ప్రాంతాలలో వాహనాల తనిఖీలు నిర్వహించగా, ఈ తనిఖీలలో డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్ పత్రాలు పరిశీలించడంతో పాటు హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం వంటి నిబంధనలను కూడా తనిఖీ చేస్తున్నారు.

మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ, వారికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నారు. "ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం. నేరాలను అరికట్టడం, ప్రమాదాలను తగ్గించడం కోసం వాహనాల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి" అని పోలీసు అధికారులు పేర్కొన్నారు.

ప్రజలు పోలీసుల తనిఖీలకు సహకరించాలని, వాహన పత్రాలను ఎప్పుడూ వెంట ఉంచుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. అలాగే ఎలాంటి అనుమానాస్పద వాహనాలు లేదా వ్యక్తులు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గించడంతో పాటు నేరాలను ముందస్తుగా నియంత్రించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఏపీలో మార్చి 16 నుంచి ఒంటి పూట బడులు ప్రారంభం

అనంత, ఫిబ్రవరి 20 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్‌లో పెరుగుతున్న ఎండల నేపథ్యంలో విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. మార్చి 16 నుంచి రాష్ట్రవ్యాప్తంగా మార్నింగ్ స్కూల్స్ అమలు కానున్నాయి.

స్కూల్ టైమింగ్స్:
ఉదయం 8:00 -- మధ్యాహ్నం 12:30
12:30కి మధ్యాహ్న భోజనం

పరీక్షా కేంద్రాలున్న పాఠశాలల్లో:
మధ్యాహ్నం 1:00 -- సాయంత్రం 5:00 వరకు క్లాసులు

పదవ తరగతి పరీక్షలు:
మార్చి 16 -- ఏప్రిల్ 1
ఉదయం 9:30 -- మధ్యాహ్నం 12:45

విద్యార్థులు మరియు తల్లిదండ్రులు సమయాలను గమనించి ముందస్తు ప్రణాళిక చేసుకోండి

